క్లుప్తంగా

ఒకేసారి రూ.లక్ష రైతు రుణమాఫీ చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్: రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరికీ ఒకేసారి రూ.లక్ష రుణమాఫీ చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పైళ్ల యాదిరెడ్డి కొల్లూరి రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కలెక్టరేట్ ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ భాస్కర్ రావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 45 శాతం మందికే రుణమాఫీ చేయడం జరిగిందని, మిగతా 55 శాతం మంది రైతులకు వడ్డీల పేరుతో బ్యాంకులోనే జమ చేసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎలగందుల అంజయ్య, నాయకులు జక్క దయాకర్ రెడ్డి, తెడ్ల ఆంజనేయులు, సోమన ఐలయ్య, స్వామి, మనోహర్ గౌడ్, రాజు రెడ్డి, ఉప్పల మారయ్య, వెంకటేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పిగ్ బ్రీడింగ్ జీఓ అమలు చేయాలి

భువనగిరిటౌన్: ఎరుకల సాధికారత పథకం పిగ్ బ్రీడింగ్ జీఓను అన్ని మండలాల్లో అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఎరుకల ఎంపవర్‌మెంట్ స్కీంకు సంబంధించి జిల్లాలో సహకార సంఘాల సొసైటీలకు లోన్లు, భూములు కేటాయించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుతడి యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షుడు మనుపటి అంజి, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కావడి ప్రవీణ్, కుతాటి అఖిల్, లక్ష్మి, యాదగిరి, జిల్లా కార్యదర్శి సామిల్, రాజు, వెంకటేష్, నవీన్, రవి, పెంటయ్య, ఆంజనేయులు, రమేష్, బాలయ్య, శివరాజ్, బాల నరసింహ, ఉపేందర్, యాదగిరి, పరశురాం పాల్గొన్నారు

గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి



వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

మోత్కూరు: గ్రామాల్లో ప్రబలుతున్న సీజనల్ జ్వరాలు, ఇతర వ్యాధుల నివారణకు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం వారు సందర్శించారు. గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని వైద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమల నివారణకు ఫాగింగ్, బ్లీచింగ్ చల్లే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. వారి వెంట సీపీఎం నాయకులు కందుకూరి నర్సింహ, బండి రవి, మల్లేషం, కందుకూరి అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

11న మెగా హెల్త్‌క్యాంపు

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలో బుధవారం పద్మశాలీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్‌క్యాంప్ నిర్వహిస్తున్నామని సంఘం అధ్యక్షుడు గంజి యుగేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్యాంప్‌లో రోగులకు గుండె, ఎముకలు, కంటి, జనరల్ ఫిజీషియన్, గైనకాలజీ, 2డీ ఎకో, ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

'గృహలక్ష్మి'కి అనర్హులను ఎంపిక చేశారని ఆందోళన



నిరసన తెలుపుతున్న నాయకులు

సంస్థాన్ నారాయణపురం: గృహలక్ష్మి పథకానికి అనర్హులను ఎంపిక చేశారని ఆరోపిస్తూ అఖిల పక్షాల ఆధ్వర్యంలో సోమవారం సంస్థాన్‌నారాయణపురంలో నిరసన తెలిపారు. ఇళ్లు లేని వారికి అన్యాయం జరిగిందని ఆరోపించారు. కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వంట గది నిర్మాణ పనులు ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో వంట గది నిర్మాణానికి ఎంపీపీ గుత్త ఉమాదేవి సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీహరి, ఎంపీటీసీ సభ్యుడు బచ్చనగొని గాలయ్య, గుత్త ప్రేమ్‌చందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఆశీర్వాదం, జానయ్య, బాలునాయక్, శ్రీను, ముత్యాలు, ఉషా, చిరంజీవి, నవీన్, భిక్షం పాల్గొన్నారు.

శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

- ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో కార్యక్రమాలను పూర్తి చేసిన ప్రజాప్రతినిధులు



చీకటిమామిడిలో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి



భువనగిరిటౌన్: అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న చైర్మన్ ఆంజనేయులు



చౌటుప్పల్: డ్రెయినేజీ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజు

బొమ్మలరామారం: ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో సోమవారం ఉదయమే ప్రజాప్రతినిధులు ఆయా మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు హడావుడిగా పూర్తి చేశారు. జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి బొమ్మలరామారం మండలంలోని చీకటిమామిడిలో ఓవర్ హెడ్ ట్యాంక్, లక్ష్మి తండాలో గ్రామ పంచాయితీ భవనం, పీహెచ్‌సీ సబ్ సెంటర్ భవనం, యూత్ బిల్డింగ్, వాటర్ ట్యాంక్, మర్యాలలో యూత్ బిల్డింగ్ నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. అదేవిధంగా గోవింద్ తండాలో జీపీ భవనం, చౌదర్‌పల్లిలో పీర్ల కొట్టం, పాల సెంటర్, నాగినేనిపల్లిలో జీపీ భవనం, ఓపెన్ జిమ్ భవనానికి శంకుస్థాపన, మహిళ భవనానికి ప్రారంభోత్సవం, ఫక్కీరుగూడెంలో జీపీ భవనం, పీర్ల కొట్టం, సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన, మేడిపల్లిలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన, మైలారంలో పీహెచ్‌సీ సబ్ సెంటర్‌కు, పీర్ల కొట్టం, ముదిరాజ్ భవనం, కురుమ సంఘం భవనం, మహిళా సంఘ భవనం, డబుల్ బీటి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మైలారం కిందితండాలో జీపీ భవనం, రామలింగంపల్లిలో పీహెచ్‌సీ సబ్ సెంటర్ శంకుస్థాపన, తూంకుంటలో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు.

దశల వారీగా అభివృద్ధి

భువనగిరిటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులను దశల వారీగా అభివృద్ధి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు తెలిపారు. సోమవారం తాతానగర్‌లోని రజక సంఘం భవనాన్ని ఆయన ప్రారంభించారు. రూ.10లక్షల వ్యయంతో యూత్ బిల్డింగ్, రూ. 33లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జనగాం నర్సింహాచారి, ఊదరి లక్ష్మీసతీష్, బీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీసీ రోడ్లు, డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన

చౌటుప్పల్: మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పలు వార్డుల్లో సోమవారం సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేష్, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, సందగళ్ల విజయసతీష్, ఆలె నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

చౌటుప్పల్: మండల పరిధిలోని పెద్దకొండూర్ గ్రామంలో రూ.10లక్షల వ్యయంతో నిర్మించనున్న యాదవ సంఘం భవన నిర్మాణ పనులకు సోమవారం అఖిల భారత యాదవ సభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్యయాదవ్, సర్పంచ్ కాయితి రమేష్‌గౌడ్, ఎంపీటీసీ బద్దం కొండల్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ గుండెబోయిన రూపమ్మమల్లేష్‌యాదవ్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బద్దం పాండురెడ్డి, గుండెబోయిన ఇస్తారి, ఐలయ్య, కృష్ణ, శ్రీశైలం, మహేష్, కిరణ్, గణేష్, రాజు, లింగేష్, లింగస్వామి పాల్గొన్నారు.

సిరివెనికుంట పంచాయతీ భవనం..

భువనగిరిరూరల్: మండల పరిధిలోని సిరివేణికుంటలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, సర్పంచ్ పడాల అనిత, ఎంపీటీసీ గడ్డమీది చంద్రకళ, ఉపసర్పంచ్ అమత పాల్గొన్నారు.

వలిగొండలో అభివృద్ధి పనుల ప్రారంభం

వలిగొండ : మండలంలోని గొల్లపెల్లిలో సీడీపీ నిధులు రూ.12లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ గూడూరు శివశాంత్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. అదేవిధంగా అక్కంపెల్లిలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు, నూతన గ్రామపంచాయతీ భవనాన్ని సర్పంచ్ గుడిసె రాజేశ్వరి నర్సింహ ప్రారంభించారు. జంగారెడ్డిపల్లెలో రూ.20లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని సర్పంచ్ శివరాత్రి ఎల్లమ్మ ప్రారంభించారు. కాగా.. జంగారెడ్డిపల్లెలో నిర్మించిన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం పూర్తి కాలేదని, గ్రామంలోని ప్రజలకు సమాచారం ఇవ్వకుండా, అధికారుల అనుమతి లేకుండా సర్పంచ్ ఏకపక్ష నిర్ణయంతో భవనాన్ని ప్రారంభించారని అదే గ్రామానికి చెందిన శివరాత్రి వెంకటేష్ నిరసన తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో సురకంటి వెంకట్‌రెడ్డి, కల్యూరి నర్సింహ, దేశిరెడ్డి వీరారెడ్డి, మండడి ఎల్లారెడ్డి, బద్దం అపర్ణ, శీను, శివరాత్రి నర్సింహ, ఆలకుంట్ల పద్మ, పాండురంగారెడ్డి, బొంత నిర్మల, కార్యదర్శులు సుష్మిత, శృతి పాల్గొన్నారు.

కల్వర్టు పనులు ప్రారంభం

మోటకొండూర్: మండలంలోని మేడికుంటపల్లి-రాయికుంటపల్లి గ్రామాల మధ్య కల్వర్టు పనులను సోమవారం ఎంపీపీ పైళ్ల ఇందిర ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత, బొట్ల యాదయ్య, ఎగ్గిడి బాలయ్య, లింగం, పన్నాల నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

రామన్నపేట: పద్మశాలీ కాలనీ, కొమ్మాయిగూడెంలో ఎంపీ నిధులతో చేపట్టిన సీసీరోడ్ల నిర్మాణ పనులకు సోమవారం ఎంపీటీసీ వనం హర్షిణీ, సర్పంచ్ జెల్లెల లక్ష్మమ్మ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వనం చంద్రశేఖర్, గురజాల అంజిరెడ్డి, కూనూరు కృష్ణ, బాతుక వెంకన్న, అంతటి సత్తయ్య, గురజాల మహేష్‌రెడ్డి, నర్ర నరేష్, తిరుపాల ఐలయ్య, భిక్షపతి, శ్రీను, కృష్ణ, పాండు, వెంకన్న పాల్గొన్నారు.

మోత్కూరు: మండలంలోని పాడిచేడు గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులకు సోమవారం సర్పంచ్ పేలపూడి మధు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు ధీటి సంధ్యారాణి, నాయకులు పేలపూడి సత్యనారాయణ చౌదరి, కాసోజు శంకరమ్మ, బోయపల్లి సైదులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్ అన్నారు. యాదగిరిపల్లి, బీసీ కాలనీ, చికెన్ మార్కెట్‌లో పార్కులను ప్రారంభించినట్లు వారు తెలిపారు. గణేష్ నగర్‌లో రూ.కోటితో డ్రెయినేజీ నిర్మాణానికి, నూతన మున్సిపల్ కార్యాలయానికి, గుండ్లపల్లిలో దోభి ఘాట్‌కు శంకుస్థాపన చేశామని పేర్కొన్నారు. కాగా.. మున్సిపాలిటీలో పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు వచ్చిన ప్రభుత్వ విప్ గొంగిడి సునీత ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించడంతో కార్యక్రమాల్లో పాల్గొనకుండా వెళ్లిపోయారు. కార్యక్రమాలను మున్సిపల్ చైర్ పర్సన్ కొనసాగించారు. వైస్ చైర్మన్ కాటంరాజు, కౌన్సిలర్లు విజయలక్ష్మి, బూడిద సురేందర్, తాళ్లపల్లి నాగరాజు, ఆవుల మమత, గుండ్లపల్లి వాణి, గౌళికార్ అరుణ, పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, సెక్రటరీ జనరల్ నరహరి, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి మహిళల ఉసురు తగులుతుంది

- పీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి



ఎనగండితండాలో నిర్వహించిన ప్రజాచైతన్య యాత్రలో చలమల్ల కృష్ణారెడ్డి

చౌటుప్పల్: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో మద్యాన్ని ఏరులై పారిస్తోందని, భర్తలు, కొడుకులను కోల్పోయిన మహిళల ఉసురు సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి తగులుతుందని పీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలంలోని పీపల్‌పహాడ్, అల్లాపురం, ఎనగండితండా, దుబ్బతండా, కొయ్యలగూడెం, దేవలమ్మనాగారం గ్రామాల్లో సోమవారం ప్రజాచైతన్య యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఓట్ల కోసం హడావుడిగా శంకుస్థాపనలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులకు తొమ్మిదిన్నరేళ్లలో సమస్యలు కనిపించలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు అవినీతికి పాల్పడుతూ ప్రజల సొమ్మును రాబందుల్లా దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే అన్ని వర్గాల ప్రజలు బాగుపడుతారన్నారు. కార్యక్రమాల్లో బ్లాక్, మండల, మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహగౌడ్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు నల్లంకి వెంకట్‌గౌడ్, యూత్ అధ్యక్షుడు మాదగోని శేఖర్, నాయకులు బత్తుల శ్రీహరి, కేతరాజు అచ్చయ్య, బోయినపల్లి అరుణ్‌కుమార్, రాచకొండ భార్గవ్, జనార్దన్‌రెడ్డి, ఎర్రగుంట వెంకటేశం, కరంటోతు రాజునాయక్, శ్రీనునాయక్, జక్క సుధాకర్‌రెడ్డి, పన్నాల రాజిరెడ్డి, మల్కాపురం నర్సింహ, ఎర్ర పెంటయ్య, డిల్లీ చంద్రకళ, బాలం అండాలు, అబ్బాస్‌బేగం, కొమ్ము సుధ తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజకీయాల స్ఫూర్తి ప్రదాత కాన్షీరాం



భువనగిరి: మాట్లాడుతున్న నల్ల నరేందర్

భువనగిరి: పట్టణంలో సోమవారం ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాన్షీరాం వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్ మాట్లాడుతూ బహుజన రాజకీయాల స్ఫూర్తి ప్రదాత కాన్షిరాం అని అన్నారు. ఆయన ఆశయాలను సాధించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వినోద్ కుమార్, గాలయ్య, లింగస్వామి, నర్సింగ్, మహేష్, సంజీవ, సాయికుమార్, మహేష్, సాయికిరణ్, తరుణ్ పాల్గొన్నారు.

కాన్షీరాం చిత్రపటానికి నివాళి

చౌటుప్పల్: పట్టణ కేంద్రంలో సోమవారం బీఎస్‌పీ ఆధ్వర్యంలో కాన్షీరాం వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సుభాష్ చంద్రబోస్, మస్కు నర్సింహ, కత్తుల పరమేష్, పద్మ, లింగస్వామి, రమేష్, రాములు, తరుణ్, హరికృష్ణ, రవితేజ, వెంకటేష్, నితీష్, యాదగిరి తదితరులున్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి



బీమా చెక్కు అందజేస్తున్న అర్బన్ బ్యాంకు చైర్మన్

భూదాన్‌పోచంపల్లి: బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్‌బ్యాంకు చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన బ్యాంకు ఖాతాదారుడు చిటుకుల అంబదాస్‌కు ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమాయోజన(పీఎంజెజెబీవై) పథకం కింద మంజూరైన రూ.2లక్షల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ సీత శ్రీనివాస్, మేనేజర్లు రచ్చ శ్రీనివాస్, తూర్పు చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా చదవాలి



మాట్లాడుతున్న ఎస్‌ఐ లక్ష్మయ్య

రామన్నపేట: విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి పరీక్షలకు సిద్ధం కావాలని ఎస్‌ఐ లక్ష్మయ్య అన్నారు. సోమవారం రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠ్యాంశాలను ఎప్పటికప్పుడు చదువుకుని, సందేహాలను తరగతి గదిలో నివృత్తి చేసుకోవాలన్నారు. చెడు అలవాట్లకు లోనుకాకూడదని తెలిపారు. సెల్‌ఫోన్లను అవసరమైన మేరకే ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానాచార్యులు శివకోటి, అధ్యాపకులు విజయలక్ష్మి, వేణుగోపాల్, గణేష్‌కుమార్, నిర్మల, వెంకట్‌రెడ్డి, పున్నారావ్, కిరణ్, కవిత, రాజేశ్వరి, నర్సింహారావు, నాగేష్, అశోక్, శ్రీకాంత్, ఉపేందర్, ఉమారాణి, కరుణ, నాగమణి, సత్యవతి, పరశురాం పాల్గొన్నారు.

స్వర్ణయుగాన్ని తలపిస్తోన్న కేసీఆర్ పాలన

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి



స్టోరేజ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట: సీఎం కేసీఆర్ పాలన స్వర్ణయుగాన్ని తలపిస్తోందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో పెయింటర్ల సంఘం తరఫున ఆలేరు, కొలనుపాక, మందనపల్లి, సోమారం, వంగపల్లి, రఘునాథపురం, మంతపురి, శారాజీపేట, కొల్లూరు గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన సుమారు పలువురు నాయకులు, కార్యకర్తలు సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. కార్యక్రమంలో డీలర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి కందుల శంకర్, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, పెయింటర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కిషన్, ప్రధాన కార్యదర్శి నార్సింగ్, ఎంపీటీసీ గిద్ద కరుణాకర్, సర్పంచ్ రామ్మోహన్‌శర్మ తదితరులున్నారు.

భవనాలను సద్వినియోగం చేసుకోవాలి

యాదగిరిగుట్ట రూరల్: రైతులు స్టోరేజ్, అగ్రి అవుట్‌లెట్ భవనాలను సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార బ్యాంక్ వంగపల్లి సహకారంతో, యాదగిరిగుట్ట మండలంలోని చిన్నకందుకూరు, వంగపల్లిలో స్టోరేజ్ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ సీఈఓ కొల్ల మదన్ మోహన్, యాదగిరిగుట్ట పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, డైరెక్టర్లు కానుగు భిక్షం గౌడ్, గడ్డమీది శ్రీనివాస్, ఆరె రమేష్, చంద్రగాని జహంగీర్ గౌడ్, మల్లయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకే అందుతున్న పథకాలు

- డీసీసీ మాజీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరి రూరల్: పేదలను మోసగించి బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అందజేయడం సిగ్గుచేటని డీసీసీ మాజీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, సంక్షేమ పథకాల అమలులో పక్షపాత ధోరణిని ఎండగడుతూ భువనగిరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లస్థలాలు, గృహలక్ష్మి, డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపులో అవకతవకలు జరిగినట్లు తెలుస్తోందన్నారు. దరఖాస్తు చేసుకున్న మైనారిటీలకు లోన్లు, బీసీ బంధు, అర్హులైన ప్రతి వ్యక్తికీ దళిత బంధుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. అదే విధంగా ప్రభుత్వ పథకాలు అందని వారితో ముఖాముఖి మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని, అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వలిగొండ ఎంపీపీ నూతి రమేష్, చిరుడుప్ప సువర్ణ రెడ్డి, సోమయ్య, పాక మల్లేష్, కూర వెంకటేష్, దొనకొండ వనిత, పాశం సత్తి రెడ్డి, తడక వెంకటేష్, చల్లగురుగుల రఘుబాబు, వల్లందాస్ ఆదినారాయణ, చిక్కుల వెంకటేశం, అంగడి నాగరాజు, శ్రీకాంత్, సలావుద్దీన్, గరిసె రవి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె విరమణ

భువనగిరిటౌన్ : మధ్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మె విరమించారు. పెండింగ్ బిల్లులు, పెంచిన వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 20 నుంచి సమ్మె బాట పట్టారు. ఎట్టకేలకు సోమవారం మధ్యాహ్న భోజన కార్మికులు, ఏఐటీయూసీ నాయకులతో జిల్లా విద్యాశాఖాధికారి చర్చలు జరిపారు. సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వడంతో సమ్మె విరమించారు. కాగా పెండిగ్ బిల్లులు, పెంచిన వేతనంతో పాటు సమ్మెకాలానికి కూడా వేతనం 20 రోజుల్లో చెల్లించాలని గడువు విధించినట్లు ఏఐటీయూసీ నాయకులు వెల్లడించారు. గడువులోపు సమస్యలు పరిష్కరించకపోతే మళ్లీ సమ్మె చేపడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోరేటి గ్రాములు, ఎండీ ఇమ్రాన్, ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం ఉపాధ్యక్షులు జిన్న కష్ణ నాయకులు మనేమ్మ, సంధ్యా, లక్ష్మీ, నిర్మల, శ్యామ్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు పోస్టుకార్డులు

మోత్కూరు: మోత్కూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం పోస్టు కార్డుల ఉద్యమాన్ని చేపట్టారు. ఈమేరకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కార్డులు పంపారు. బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి వెళ్లాలంటే 42కి.మీ. ప్రయాణించాల్సి ఉంటుందన్నారు. మోత్కూరుతో పాటు గుండాల, ఆత్మకూరు(ఎం), అడ్డగూడూరు, మూటకొండూర్ మండలాలతో కలుపుకొని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మత్స్యగిరి, శివ, రమేష్ తదితరులున్నారు.

యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా బాలరాజు

భువనగిరిరూరల్: యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా గంగాదేవి బాలరాజు నియామకమయ్యారు. ఈమేరకు యువజన కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ జ్యోతిష్, జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ ఇన్‌చార్జ్ ఎలిమినేట్ సురేష్‌లు సోమవారం నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో కర్ణాటక యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సురేష్, జిల్లా కార్యదర్శి చేగూరి బాలు, కొండాపురం బాలరాజు, వట్టిపల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన కార్యదర్శిగా యాదేష్..

రాజాపేట: యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజాపేట మండలంలోని రఘునాథపురానికి చెందిన బల్ల యాదేష్ నియామకమయ్యారు. ఈమేరకు సోమవారం ఆయనకు జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ నియామకపత్రం అందజేశారు.

బీజేపీ మున్సిపల్ అధ్యక్ష పదవికి రాజీనామా

మోత్కూరు: బీజేపీ మోత్కూరు మున్సిపల్ శాఖ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు బయ్యాని రాజు సోమవారం తెలిపారు. రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి బండి సంజయ్‌ను తొలగించిన తరువాత నిరాశ చెందానని, తిరిగి మళ్లీ ఆయనను నియమిస్తారేమోనని వేచి చూసి, చివరకు పార్టీ మున్సిపల్ అధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కోడ్ అమలులోకి..

- రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు తొలగింపు

భువనగిరిటౌన్, భూదాన్‌పోచంపల్లి, అడ్డగూడూరు, చౌటుప్పల్, ఆలేరురూరల్: జిల్లా వ్యాప్తంగా మున్సిపాలిటీలు, మండలాల్లో పలు రాజకీయ పార్టీల నాయకుల వాల్ పోస్టర్లను, గోడలపై రాతలను అధికారులు తొలగిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రధాన కూడల్లో, రోడ్డు మార్గంలో, ఫ్లైఓవర్ లైట్ల స్తంభాలకున్న వివిధ రాజకీయ పార్టీల నాయకుల వాల్ పోస్టర్లను తొలగిస్తున్నారు. రాజకీయ నాయకులు ఫ్లెక్సీలు పెట్టకూడదని, గోడలపై రాజకీయ నాయకుల పేర్లను రాయకూడదని అధికారులు సూచించారు. కావాలని చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



భువనగిరిలో గోడలపై పెయింట్ వేస్తున్న మున్సిపాలిటీ సిబ్బంది



చౌటుప్పల్‌లో ఫ్లెక్సీలను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

గూడూరు సర్పంచ్ ఇంట్లో చోరీ

బీబీనగర్: మండలంలోని గూడూరు సర్పంచ్ గడ్డం బాల్‌రెడ్డి నివాసంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఎస్‌ఐ యుగేంధర్ వివరాల ప్రకారం.. గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు గూడూరులోని హైదరాబాద్ వైపు వెళ్లే సర్వీస్ రోడ్డులో గల సర్పంచ్ గడ్డం బాల్‌రెడ్డి ఇంటి తాళాలను పగులకొట్టి లోనికి చొరబడ్డారు. ఇత్తడితో కూడిన పూజా సామగ్రితో పాటు ఇతర వస్తువులను అపహరించుకపోయారు. సోమవారం తెల్లవారుజామున చోరీ జరిగిన విషయాన్ని గమనించిన స్థానికులు హైదరాబాద్‌లో నివాసముంటున్న సర్పంచ్‌తో పాటు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు సంఘటనా స్థలానికి చేరుకుని, సీసీ కెమెరాలను పరిశీలించి స్థానికేతరులు చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. సర్పంచ్ భార్య గడ్డం కౌలస్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

సంక్షిప్త సమాచారం

→ బీఆర్ఎస్‌లో చేరిక

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన వివిధ పార్టీ నాయకులు సోమవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో చందుపట్ల సింగిల్ విండో మాజీ చైర్మన్ బల్గూరి మధుసూదన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జనగాం పాండు, కంకల కృష్టయ్య, కాటిక జంగయ్య, ఈర్ల కృష్ణ, నీల ఓంప్రకాష్ గౌడ్, పుట్ట వీరేష్ యాదవ్ పాల్గొన్నారు.

→ గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు

మోత్కూరు: విజ్ఞానానికి గ్రంథాలయాలు నిలయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ అన్నారు. మోత్కూరు మండలంలోని పాలడుగులో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో గ్రంథాలయాలు చదువుకున్న యువతకు ఎంతో దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదయ్య, ఉప సర్పంచ్ భగవంత్, వార్డు సభ్యులు ప్రధానోపాధ్యాయులు మురళీధర్, పంచాయతీ కార్యదర్శి శోభన్ పాల్గొన్నారు.

→ బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

వలిగొండ: మండలంలోని ఏదుళ్లగూడేనికి చెందిన మునుకుంట్ల బాలిశెట్టి ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబానికి పీఎన్నార్ ఫౌండేషన్ అధినేత నరేందర్ రెడ్డి రూ.25 వేలు, బాలిశెట్టితో కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు రూ.15 వేల ఆర్థిక సాయాన్ని సోమవారం అందజేశారు. కార్యక్రమంలో గజ్జి గంగారాం, రాయగిరి రవీందర్, పంతంగి వెంకటేశం, జగదీశ్వర్ రెడ్డి, నోముల శ్రీనివాస్, వెంకటేశం, యాదయ్య, రాజలింగం పాల్గొన్నారు.

→ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

అడ్డగూడూరు: అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్ర అనిల్ అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్ర అనిల్‌కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

→ సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

వలిగొండ: మండలంలోని సంగం గ్రామానికి చెందిన ఎల్లమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.12,500 చెక్కు మంజూరైంది. ఈ చెక్కును సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎల్లమ్మకు అందజేశారు. కార్యక్రమంలో అనంతరెడ్డి, నరేందర్, సత్యనారాయణ, శంకర్ పాల్గొన్నారు.

→ శివాలయ పునర్నిర్మాణానికి నిధులు

వలిగొండ: మండలంలోని వెలవర్తిలో శివాలయ పునర్నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ, ధర్మాదాయ శాఖ నుంచి రూ.40 లక్షలు మంజూరు చేసినట్లు మాజీ సర్పంచ్ మల్లం శ్రీనివాస్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

→ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

వలిగొండ: మండల కేంద్రంలో ఇటీవల చేపట్టిన వెంచర్లలో 10 శాతం స్థలాన్ని గ్రామ పంచాయతీకి స్వాధీనం చేయకుండా యజమానుల సహకారంతో కొంత మంది అక్రమార్కులు అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని వలిగొండకు చెందిన కూర శ్రీనివాస్ ఆరోపించారు. ఈమేరకు విచారణ చేపట్టి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

→ కళాశాలలో స్వాగత వేడుకలు

భువనగిరి రూరల్ : రాయగిరిలోని యూనిటీ ఫార్మసీ కళాశాలలో బీఫార్మసీ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరింటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివితే విజయం వరిస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ అంపటి శ్రీనివాస్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎస్ సరిత, హెచ్ఓడీ రవికృష్ణ, రాజీవ్, ఎండీ ఇస్మాయిల్, ప్రియాంక, పావని, నాగరాజు పాల్గొన్నారు.